**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలాల, జిల్లాలు, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, మార్చి 04 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 144


# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

## కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ

**కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి**
**తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం**
**కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి**
**బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు**
**గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి**
**పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ**



**న్యూఢిల్లీ,మార్చి3:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు.
మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# అయోధ్యపై ఉగ్రకుట్ర

## భగ్నం చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,మార్చి3:**అయోధ్యలోని రామాలయ ంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యా ంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యా నాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷–గ్గ÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

## బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి3:** ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు.

# 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

## తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి3:** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలి సిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశా రు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజ యవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీప డేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగి ంచిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీ యేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దా దాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖ పట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

**రాయ్‌పూర్, మార్చి 03:** ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ధామ్‌తారి జిల్లాలో ఖల్లారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదగిరి అడువుల్లో సోమవారం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా.. మరి కొంత మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. అయితే ఈ ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోన్నట్లు తెలుస్తోంది.

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం

**హైదరాబాద్/విజయవాడ,మార్చి3:** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ పక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టుభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్– మెదక్– నిజామాబాద్–ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.



### అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

# ఆనోరా మూవీకి అవార్డులు పంట

**–అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక**



**లాస్‌ఎంజిల్స్,మార్చి3:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది.

### కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# మల్క కొమురయ్య విజయం




**కరీంనగర్, మార్చి 03:** తెలంగాణలోని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం సాధించారు. ఇక నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని అందుకొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఈ గెలుపు ఆయన సొంతమైంది. అలాగే వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఇంకా కొనసాగుతోంది. మార్చి 27వ తేదీన తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరిగాయి.వాటికి సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీ ఉదయం ప్రారంభమైంది. వాటిలో ఒకటి వరంగల్, ఖమ్మం, నల్గొండకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఇక 2 ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అదే విధంగా.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించిన ఎమ్మెల్సీ కౌంటింగ్ ఈ రోజు జరుగుతోంది.వీటిలో రెండు స్థానాల ఫలితాలు తేలిపోయాయి. వాటి విజేతలు ఎవరో స్పష్టత వచ్చేసింది. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అలాగే కౌంటింగ్ సైతం కొనసాగుతోంది. అందులో ప్రధానంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో తొలిసారి బీజేపీ బోణి కొట్టింది.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

## జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

**తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై,మార్చి3:** లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మా్ర తమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంప దతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియో జకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అం శంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.



# శ్రీ రాగా స్కూల్ 20 వ ఫౌండేషన్ డే వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
స్థానిక కొత్తగూడెం మేదరబస్తి లోని శ్రీ రాగా స్కూల్ లో ఆదివారం సాయంత్రం 20 వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథి గా కరస్పాండెంట్ మాల్లారపు. వర ప్రసాద్ మరియు మల్లారపు కవితలు హాజరై కెక్ కట్ చేసి ఈ వేడుకను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు గత 20 సంవత్సరాల నుండి సాధించిన విజయాలు , ఓటములను గుర్తు చేసుకుంటూ రాబోయే రోజుల్లో తమ విద్యార్థులు విలువైన జీవితాన్ని జీవిస్తూ,ఉన్నతమైన స్థానాన్ని పొంది శ్రీ రాగా స్కూల్ కి చీఫ్ గెస్టు లుగా రావాలనేది నా కోరిక అని,నా కోరికమేరకు గత 19 వ వార్షికోత్సవానికి శ్రీ రాగా ఓల్డ్ స్టూడెంట్ సిహెచ్ గోపినాథ్ సి ఏ (చార్టెడ్ అకౌంటెంట్) గా,ఈ 20 వ వార్షికోత్సవానికి మల్లారపు.కీర్తి బెంగ్లూర్ లో ఎం ఏ , ఇంగ్లీష్ ముగించుకొని అక్కడే ఇంటర్నేషనల్ స్కూల్ లో వైస్ ప్రిన్సిపాల్ గా చేస్తూ ఈ "శ్రీ రాగాస్ 20 దా కేజీ ఫెస్ట్ కు చీఫ్ గెస్ట్ గా వచ్చారని ఈ సందర్భంగా వారన్నారుఈ వేడుకలలో భాగంగా గత నెలలో స్కూల్ 20 వ వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవం కు ముఖ్య అతిథిగా మన ఎంఎల్ఏ శ్రీ కూనమనేని సాంబశివ రావు గారు విచ్చేసి దేశ




భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో వుందని , ఉపాధ్యాయ వృత్తిలోకి రావడం ఎంతో అదృష్టమని, కావున ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో తమ విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని అంటూ ఈ రాజకీయాల్లోకి రాకముందు నేనూ రామవరం లో స్కూల్ ను నడిపించానని,స్కూల్ జీవితం చాలా సంతృప్తినిచ్చిందని అంటూ ఆనందం తో వారి గతాన్ని గుర్తు చేసుకుంటూ విలువైన ఉపన్యాసం తో శ్రీ రాగా నిర్వాహకులు మల్లారపు.వర ప్రసాద్ మరియు కవిత లను 20 సంవత్సరాలనుండి అలుపెరగక స్కూల్ రన్ చేస్తున్నందుకు ఈ సందర్భంగా కొనియాడారు.వీరితోపాటు హై కోర్టు అడ్వకేట్ గాదె.రవిశంకర్, లగడపాటి రమేష్(శ్రీ నగర్ మాజీ ఉప సర్పంచ్), బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ మదరకోల.కిషోర్, ఇంపాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ జే. వి బాబు,ప్రముఖ కవి మరియు మ్యాథ్స్ సీనియర్ ఉపాధ్యాయులు చిట్టి.మధుసూదన్ రావు యాం .హనుమంత్ మొదలగువారు పాల్గొని పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వర రావు,రాంబాబు,సంధ్య, కౌసర్, రాంసింగ్,రేష్మ, నౌశీన్, సురేష్ కుమార్,గాయత్రి, అనుష,జ్యోతి,ధన లక్ష్మి, నాగమణి, శోభారాణి,జ్యోతిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
కొత్తగూడెం కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కోలి



చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఎం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేషు, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను

## సన్మానించిన ఐవైసి లక్ష్మీదేవిపల్లి అధ్యక్షులు ఈశ్వర్ బృందం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను లక్ష్మీదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఆధ్వర్యంలో యువత మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్ర ఐవైసి అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు,



సారథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులు లాగా పనిచేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని జల్లారపు ఈశ్వర్ అన్నారు. ఆయన వెంట జల్లారపు నిరంజన్, నవీన్ కృష్ణ, శేఖర్, శివ, రవి, ఈశ్వర్, గణేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై విద్యార్థులంతా ఉద్యమించాలి: పి డి ఎస్ యు రాష్ట్ర నేత నాగరాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
కొత్తగూడెం ప్రభుత్వ విద్యారంగమంతా ప్రైవేట్ ఫరం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థులంతా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడుగంటి నాగరాజులి అన్నారు.కొత్తగూడెం రైటర్ బస్తీలో జరిగిన జనరల్ బాడీ లో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎన్నుకోబడ్డ నాయకత్వం విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పారిశ్రామిక రంగం గా ఉన్నటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉద్యోగ అవకాశాల కోసం కూడా కొట్లాడాలని వారన్నారు. చదువుకొని ఉద్యోగం లేక అనేకమంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారారని వారన్నారు.అందంగా తీర్చిదిద్దిన గ్రంథాలయాలలో నిరుద్యోగులతో కలకలలాడిపోతున్నాయని అవి చూసి అయిన నోటిఫికేషన్ ఇవ్వాలని వారన్నారు.ఆదానీ,అంబానీ చేతుల్లోకి ప్రభుత్వ విద్య ఎట్ట పడుతుందని ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్యామ్,ప్రణయ్





లో ఎన్నికభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులుగా శ్యామ్,ప్రధాన కార్యదర్శిగా ప్రణయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఇరప రాజేష్ సహాయ కార్యదర్శిగా పి వెంకటేష్ కోశాధికారిగా భాస్కర్ తో పాటు మరో పదకొండు మంది కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ జనరల్ బాడీలో భవిష్యత్తు కార్యక్రమాలు తీర్మానాలు చేయడం జరిగింది. 1)గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలను నెలకొల్పాలి.2)ఖాళీగా ఉన్న అధ్యాపక వార్డెన్ ఎంఈఓ ల పోస్టులను భర్తీ చేయాలి 3)కేజీబీవీ లో అధ్యాపకులను పర్మినెంట్ చేయాలి. 4)పెండింగ్ లో ఉన్న హాస్టల్ వర్కర్ల జీతాలను ఇవ్వాలి 5)విద్యార్థుల స్కాలర్షిప్




రియంబర్స్మెంట్ ఇవ్వాలి 6)ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి. 7)అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలి 8)హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలను వ్యతిరేకించాలి. 9)భగత్ సింగ్ వర్ధంతులను జరపాలి. జనరల్ బాడీ లో ఈ తీర్మానాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్యామ్, ప్రణయ్, పి వెంకటేష్, రఘు,కిరణ్, జస్వంత్,రామ్ చరణ్,మనస్వి,రాగిణి,వైష్ణవి తదితరులు పాల్గొన్నాం

# తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన వేములవాడ మరియు సిరిసిల్ల ఇన్చార్జి ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

**తంగళ్ళపల్లి మార్చి 3:**
తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్పి వేములవాడ మరియు సిరిసిల్ల ఇంన్చార్జి ఎస్ డి పి ఓ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పీఎస్ పరిధిలో నమోదు అయిన కేసులు రికార్డులను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్, రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా మరియు ఇతర కేసుల గురించి వివరాలు తెలుసుకొని వాటి నిర్మూలన సంబంధించిన సూచన




లను ఎస్ఐ గారికి మరియు సిబ్బందికి తెలిపినారు అలాగే రంజాన్ పండుగ సంద ర్భంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిం దిగా సూచించారు.

# కేటీఆర్ సూచన తో కదిలిన రంగనాయక సాగర్ అధికారులు

**జక్కాపూర్ లో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించిన రంగనాయక సాగర్ ఎస్ ఈ రవీందర్, అధికారులు**
**కేటీఆర్ సూచన తో కదిలిన రంగనాయక సాగర్ అధికారులుం**

**తంగళ్ళపల్లి, మార్చి 3:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో రంగనాయక సాగర్ అధికారులు కదిలారు.నిన్నటి రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో పర్యటించిన మాజీ మంత్రి కేటీఆర్ ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పియ్యాలని తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల, నెరెల్ల, చిన్న లింగా పూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే .కేటీఆర్ ఎస్ ఈ తో పోన్ లో మాట్లాడి, నీళ్లు అందివ్వాలని సూచించారు.దీంతో సోమవారం జక్కాపూర్ లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ ఈ రవీందర్ , అధికారులు తంగళ్ళపల్లి మండలంలో రైతులు తో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి, నీటి సరఫరా అందిస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని తంగళ్ళపల్లి మండల రైతులు తో పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెల్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్ లో ఉన్న భూ పరి



హారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు తంగళ్ళపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్లా మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, తోపాటు చిన్న లింగాపూర్ , జిల్లెల్ల, దాచారం, రామచంద్రపురం, నేరెళ్ల రైతులు ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన పాత్రికేయులు



**తంగళ్ళపల్లి మార్చి 3:**
వేములవాడ పట్టణంలో తంగళ్ళపల్లి మండల టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నూతన కార్యవర్గం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసుని సోమవారం కలిశారు. నూతన కార్యవర్గానికి ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గాదగోని సాగర్, ప్రధాన కార్యదర్శి జలగం అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రెడ్డి మల్ల దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సామర్ల గట్టు, గాధ వేణి మధు, రెడ్డి రాజశేఖర్, దుబ్బాక రాజు, రాకేష్ పాల్గొన్నారు

# గంగమ్మ ఆలయంలో మెదక్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**పాపన్నపేట, మార్చి, 3, మెదక్ టుడే న్యూస్:**
మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,శెట్టి శ్రీకాంత్,గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి,గౌస్,కుమ్మరి విట్టల్, ఆకుల శ్రీనివాస్ ,గౌస్, రఘు,ఖైరొద్దీన్, భుపాల్, లక్ష్మీనారాయణ,నర్సింలు,శేఖయ్య,తదితరులు ఉన్నారు.





# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...

**పాపన్నపేట మార్చి, 3, మెదక్ టుడే న్యూస్:**
ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు,గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు.ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు.సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు .కుటుంబీకులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు..

# పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి..

**మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు...**
**కరీంనగర్ :** పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, . ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యా



దు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, . పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

# పది నిమిషాల సడలింపు ఇవ్వాలి.

ఇంటర్మీడియట్‌లో పది నిమిషాల నిబంధనకు సడలింపు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ మేరకు ఇవాళ ఆయన హైద్రాబాద్‌లోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్యను కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా జాజుల లింగంగౌడమాట్లాడుతూ.. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్ర ంలోకి అనుమతించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులకు పెనుభారంగా మారనున్నందని అన్నారు. గ్రామీణ విద్యార్థులకు సకాలంలో బస్సులు అందకపోవడం, సమయానికి పరీక్షలకు హాజరు కాలేని పరిస్థితులు ఉంటాయన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జాజుల లింగంగౌడ్ వెంట బూరశ్రీనివాస్‌గౌడ్,బండి నరేష్, చంద్ర మోహన్ రాయ్, గోదారవీందం ఉన్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, మార్చి 04 2025

# 100 ఏండ్లు 100 మందితో..

**కళ్లెం వారి సకుటుంబ సపరివార ఆత్మీయ సమ్మేళనం**



**కరీంనగర్/గన్నేరువరం, మార్చి 3** 100 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో ఓ కుటుంబం వినూత్న రీతిలో ఆలోచించి తామెందుకు ఆత్మీయ సమ్మేళనం చేసుకోకూడదనే ఆలోచనతో 100 ఏండ్లు 100 మంది కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. వివరాల్లోకెళ్తే గన్నేరువరం మండలం ఒగులాపూర్ గ్రామంలో కళ్లెం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. 100 ఏండ్ల క్రితం ర్యాగంపేటకు చెందిన కళ్లెం రాంరెడ్డి గడ్డం వారి ఇంటి అమ్మాయి అయిన రామవ్వను పెళ్లి చేసు కున్నాడు.గడ్డం ఇంటి వాళ్ళు వాళ్ళ అమ్మాయినీ అత్తారింటికి, దూరం పంపించడం ఇష్టం లేక అల్లుడికి ఆస్తిలో వాటా ఇచ్చి ఇల్లరికం అల్లుడిని చేసుకున్నారు. అప్పటి నుండి కళ్లెం కుటుంబం సంబయ్యపల్లె లో ఉండడం జరిగింది. కళ్లెం రాంరెడ్డి రామవ్వకు సంతానంగా ముగ్గురు కుమారులు కళ్లెం వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, బలరాం రెడ్డి జన్మించారు. వీళ్ళకు కొడుకులు, కూతుర్లు, మనుమలు, మనుమరండ్లు దాదాపుగా 100 మంది ఉన్నారు. ఈ క్రమంలో 1982 లో కరీంనగర్ లో డ్యాం నిర్మాణం చేపట్టడం జరిగింది. అందులో రెండు కుటుంబాలకు సంబంధించిన భూమి డ్యాంలో మునగలేదు. మిగిలిన కళ్లెం కుటుంబాల వ్యవసాయ భూమి డ్యాంలో పోవడం వల్ల వాళ్ళు వివిధ గ్రామాలకు వలస వెళ్ళడం జరిగింది. ఇలా 100 సంవత్సరాలు గడిచాయి. ఈ క్రమంలో కళ్లెం కుటుంబంలో ఇద్దరికీ కళ్లెం ఎల్లారెడ్డి ఒగులాపూర్, కళ్లెం మల్లారెడ్డి మాదాపూర్ వాళ్ళకి ఒక వినూత్న ఆలోచన వచ్చింది. ఒక పాఠశాలలో చదివిన పిల్లలు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్నారని, కుటుంబం తరుపున ఆత్మీయ సమ్మేళనం మేమెందుకు జరుపుకోకూడదనే ఆలోచన వచ్చింది. అందరం ఒకే చోట కలిసి కష్ట,నష్ట, బాధ, దుఃఖాలను పంచుకోకూడదు అనే వినూత్న ఆలోచనే ఈ కళ్లెం వారి సకుటుంబ సపరివార ఆత్మీయ సమ్మేళనం.

# బీసీ హక్కులసాధన సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా వహించండి

**సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**హైదరాబాద్, మార్చి 03** ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... వివిధ రంగాలలో విశేష కృషి చేసిన, నిష్ణాతురాళ్లయిన బీసీ మహిళలను గుర్తించి అన్ని జిల్లాల్లో వారికి తగు సత్కారం చేసి వారి అనుభవాలను, వారు చేసిన విశేష సేవలను ఈ తరం వారికి అందించే విధంగా వారి చేత మంచి ఉపన్యాసాలు ఇప్పించి బీసీ విద్యార్థినులను బీసీ మహిళలను చైతన్యం చేసే దిశగా బీసీ హక్కుల సాధన సమితి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలాగే అన్ని జిలాల్లో కూడా దేశవ్యాప్తంగా బీసీ జనగణలలో భాగంగా కుల గణనచేపట్టాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిం చాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా ఆనాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని అవసరమైతే అఖిలపక్ష బీసీ బృందాన్ని ఢిల్లీకి తరలించి తెలంగాణలో జరుగుతున్న బీసీ ఉద్యమాన్ని బీసీ వాదాన్ని కేం ద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చే యాలని ఆయన కోరారు. కామారెడ్డి బీసీ డిట్ల రేషన్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, ఇది ఒకటే కాకుండా బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన పది హామీలను అమలు చేయాలని అమలు అయ్యేం తవరకు బీసీ హక్కుల సాధన సమితి బీసీల తరపున ఉద్యమం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు

# కేటీఆర్ మాటలు చుస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

**వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల, వేములవాడ, మార్చి 03**
కేటీఆర్ మాటలు చుస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్లారెడ్డి పేట మండలం రాజన్న ఎట పర్యటనలో కేటీఆర్ మాట్లాడిన మాటలపై ఆయన స్పందించారు. కేటీఆర్ ఈమధ్య సిరిసిల్లకు అమావాస్యకు పున్నంకి వస్తూ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, ఆయన మాటాడినా మాటలు చుస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. పడవబడ్డ మల్కపేట ప్రాజెక్టు నుంచి మీ నియోజకవర్గ%శీ%లో ఎల్లారెడ్డిపేటకు 0.2 టీఎంసీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ఉండి ఉంటే కెసిఆర్ నీళ్లు వదిలిపెడుతుండే దేవుని గుట్ట వరకు నీళ్లు పోతుంది అని కేటీఆర్ మాట్లాడిన మాట శుద్ధ అబద్ధం అన్నారు. మీ హయాంలో మలకపేట రిజర్వాయర్ నుండి చుక్క నీరు దేవుని గుట్ట వరకు కాదు కదా కింది వరకు కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. మీ హయంలో మల్కపేట్ రిజర్వాయర్ పనులు చేసినా వారికి 11 కొట్లు బకాయిలు పెడితే మా ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. చిల్లి గవ్వ ఇవ్వకుంటే మోటార్లు ఆన్ చేయమంటే వాళ్లను మేము డబ్బు ఇప్పించే ఏర్పాటు చేసి మంత్రితో మాట్లాడి నీళ్లు ఏర్పాటు చేశాం అన్నారు. మాకు రైతుల పై చిత్త శుద్ధి ఉందని, కేటీఆర్ ఏదో శుభకార్యానికి వచ్చి రైతులతో మాట్లాడి రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. మేము చిరు వ్యాపారులకు వ్యతిరేకం కాదు.టీ స్టాల్ విషయంలో కేటీఆర్ బొమ్మ ఉంటే ఎన్నికల కోడ్ సమయంలో మీరు తప్పు అనవలసింది పోయి దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఎలక్షన్ కోడ్ సమయంలో మహనీ యుల విగ్రహాలకు కూడా ముసుగు వేస్తు న్నారు. మీ హయాంలో 2000 ఎకరాల ప్ర భుత్వ భూములు అప్పనంగా దోచిపెడితే వాటిని తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరుగుతుందన్నారు. పట్నంలో నేను దోచుకుంటా పల్లెల్లో మీరు దోచుకోండి అన్న చందాన కేటీఆర్ మాట్లాడిన తీరు ఉందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ అంటే మీరు కాళేశ్వరం అంటున్నారు కానీ అది కుళేశ్వర్ రావు అయ్యిందని, పగిలిన కాళేశ్వరం నుంచి నీరు ఇవ్వమంటున్న మీరు అది పర్రె పడ్డదని ఒప్పుకున్నారు కదా.నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఢిల్లీ నుంచి ఇప్పుడు ప్రాజెక్టులో చుక్క నీరు కూడా ఆపదని చెప్పారు. ఒకవేళ నీటిని ఆపే ప్రయత్నం చేస్తే డ్యాం మొత్తం కూలి పోతుందని అధికారులు చెప్పారు. కాళేశ్వరం చుక్క నీరు వాడకుండా అనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతో 1.50 వేల మెట్రిక్ టన్నుల వడ్లను వానాకాలంలో రైతులు పండించారు. అప్పర్ మానేరుకు అర టీఎంసీ నీటిని విడుదల చేయడం జరిగింది. 10,11,12 ప్యాకేజ్ ద్వారా చెరువులకు నీటిని నింపడం జరిగింది. కేటీఆర్ హైదరాబాద్ వెళ్లేటప్పుడు ఒకసారి జిల్లెల్ల ప్రాంతంలో ఆగి చెరువులకు నీరు వస్తున్నాయ లేదా అని చూడమన్నారు. మళ్లీ సాయంత్రం మంత్రులతో , ఈఎన్ సి, అధికారులతో మాట్లాడడం జరిగింది. 25 లక్షల రైతు కుటుంబాల ఏకకాలం రుణమాఫీ చేసాం. రైతులకు రుణ మాఫీ చేసినా ప్రభుత్వం మాది. మొదటి సంవత్సరంలో రైతులకు సుమారు 55 వేల కోట్లు వివిధ రూపాలలో అందజేయడం జరిగింది. మీలాగా రైతుల వద్ద కొనుగోలు విషయంలో 44 కిలోలు జోకి రైతులను దోపిడీ చేయలేదు. గతంలో మీరు వేములవాడ ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి రైతులు రోడ్లు ఎక్కాక నిరు విడుదల చేసేవారు. మేము రైతులపై చిత్తశుద్ధితో రైతులు రోడ్లు ఎక్కక ముందే నీటిని విడుదల చేస్తున్నాం. పదో ప్యాకేజ్ 11 ప్యాకేజ్ చేసుకున్నారు కానీ మీ నిర్వాహకం వల్లే ప్యాకేజ్ 9 ఇంకా పూర్తి కాలేదు. మీ బామ్మర్ది మీ నాన్న వాళ్ళ ప్రాజెక్టులకు నీళ్లు తీసుకువెళ్తున్నారు. మీ నిర్లక్ష్యం వల్ల పడవ పడ్డ ప్రాజెక్టులను మేము పూర్తి చేస్తున్నాం. మీ హయాంలో పనిచేసిన కాంట్రాక్టర్లకు మీరు బిల్లు చెల్లించకుంటే మేము చెల్లిస్తున్నాం. సింగసముద్రంలోకి నీటిని తీసుకెళ్లి అక్కడినుండి మోటార్లతో అప్పార్ మానేరుకు నింపే ప్రయత్నం చేస్తున్నాం. మీ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని ఆది శ్రీనివాస్ ఆరోపించారు.

# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి.

**కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడంలో రైటర్ల పాత్ర కీలకం. రెండవ దశ శిక్షణలో భాగంగా నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణ ఎస్పీ అఖిల్ మహాజన్...**



**రాజన్న సిరిసిల్ల, మార్చి 03**
జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు రెడవ దశ రైటర్స్ శిక్షణలో భాగంగా 15 రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో నమోదు అయిన ప్రతి కేసులలో పిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, ఛార్జ్ షీట్ వరకు ఏ విధంగా చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి, నేర స్థలంలో సాక్ష్యాలు ఎలా సేకరించాలి, పంచనామా ఎలా చేయాలి, మొదలగు అంశాలపై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నేర చేదనలో సాక్షదారాలు సేకరించడం, కేసుల విచారణ నివేదికలను పటిష్ఠంగా రూపొందించడం వల్ల నేర నిరూపణ జరిగి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయవచ్చన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నూతన కానిస్టేబుళ్లు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటు విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న నూతన కానిస్టేబుళ్లకు 15 రోజుల రైటర్ శిక్షణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త చట్టాలు,వివిధ నేరస్థలలు సందర్శించిన సమయంలో సాక్షాదారలు ఏ విధముగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేర స్థలంలో ఏ ఏ వస్తువులు స్వాధీన చేసుకోవాలి, నేర స్థలంలో ఏ ఏ విషయాలు గమనించాలి, సాక్షుల వాం గ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి, ఫోరెన్సిక్ లైబరేటరీకి ఎంఎం పంపించాలనే అంశాల తెలిపారు.ఎస్పి ప్రత్యేక శిక్షణఇవ్వడం జరిగిందనివెంట ఇన్స్పెక్టర్ మధుకర్, సిబ్బందిఉన్నారు.

# సద్గుణాలే 'సక్సెస్'కు రాచబాటలు - డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, కవి, రచయిత, కాలమిస్ట్





ప్రతి వ్యక్తి తన జీవితంలో ఎదిగి 'సక్సెస్' శిఖరానికి చేరడానికి నిచ్చెన మెట్లుగా మన సద్గుణ సంపదలు దోహదపడతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, కవి, పాఠ్య పుస్తక రచయిత, కాలమిస్ట్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు చీర్లవంచ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నతపాఠశాలలో గోల్డెన్ శాతవాహన ల యన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన పరీక్షల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడుతూ మన ఉన్నత వ్యక్తిత్వమే మన ఎదుగుదలకు ఇంధనంగా వినియోగ పడుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగ పడతాయని అన్నారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేసిన వారికి అద్భుతమైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. చెడు అలవాట్లు మన భవిష్యత్తును నాశనం చేస్తాయని, మంచి అలవాట్లతో ఉత్తమ వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎదగడానికి పేదరికం అడ్డుకాదని, పేదలకే ఎదగాలనే కసి ఉంటుందని, ఆ కసిని కృషిగా మార్చుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. పుస్తక పఠనాన్ని మంచి అలవాటుగా జీవితాంతం కొనసాగించిన వారు మేధావిగా గౌరవించబడతారని గుర్తు చేశారు. పాఠశాల హెచ్ఎం మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లయన్ శంకర్, ఏ వి ఎస్ రాజులు మాట్లాడుతూ విద్యార్థులకు దిశ నిర్దేశనం చేశారు. రానున్న పరీక్షల్లో ఆత్మవి శ్వాసంతో పాల్గొని ఉత్తమ ఫలితాలను సాధిం చిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ప్రకటి ంచారు. ఈ సందర్భంగా తన రాసిన పుస్తకా లను పాఠశాల ప్రిన్సిపాల్, సభాధ్యక్షుడు మల్లే శంచేతులమీదుగా గ్రంథాలయానికి

# మార్చ్ 8న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేయండి.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**



**సంగారెడ్డి :**
ఈ నెల 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను పురస్కరించుకొని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటు వంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులలో ఇరువర్గాలు రాజీపడేలా వారికి అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన/ హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఇ-పెట్టి కేసులు మరియు మద్యం తాగి పట్టుబకడిన కేసులలో ఫైన్ అమౌంట్ చెల్లించే విధంగా చూడాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వివాహరించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ కుదుర్చకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డి4సి డియస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.



**మెదక్ మార్చ్ 3 మెదక్ టుడే న్యూస్**
సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే ఎం ఎన్ కెనాల్ కాలువను మరియు దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు.ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగు నీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని , చెప్పారు చివరి ఆయ కట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికా రులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివా సరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**నారాయణ ఖేడ్, మార్చ్ 03**
జడ్పీహెచ్ఎస్ నిజాంపేట పాఠశాలలో ఈ రోజు 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేసి మెప్పించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యా యులుగా ఎంపిక కాబడిన పదవతరగతి విద్యార్థులు చక్కటి పాఠ్యాంశ బోధన చేసి ఆరు నుండి 10వ తరగతి విద్యార్థులకు బోధించి తమదైన ముద్ర వేసుకున్నారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా అవకాశం ఇస్తే చక్కగా ఉపాధ్యాయులను అనుకరిస్తూ, అనుసరిస్తూ బోధించారు అలాగే విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్గా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ఎండి జాకీ , జాయింట్ కలెక్టర్ గా ఎస్కే ఫాతిమా, రీజినల్ జాయింట్ డైరెక్టర్ గా తెలుగు మీడియం విద్యార్థిని శైలజ, విద్యాశాఖాధికారిగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియంకు చెందిన లావణ్య, మండల విద్యాశాఖ అధికారిగా సురేందర్ నాయక్ ప్రధానోపాధ్యాయులుగా హర్షద్, గణిత ఉపాధ్యాయురాలుగా గాయత్రి, వినయ్ కుమార్, రిషిత, పిఈటి గా మీనాక్షి, అక్షిత, జగన్, నరసింహులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులుగా భవాని బయోసైన్స్ ఉపాధ్యా యులుగా సునీల్ తెలుగు ఉపాధ్యాయులుగా చందన, చిన్న, పవిత్ర, సురేష్, వ్యవహ రించారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా బాలరాజ్ హిందీ ఉపాధ్యాయులుగా వసంత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా రిషిత , తెలుగు భాష ఉపాధ్యాయులుగా సిహెచ్ మోహన్ పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ గా పదవ తరగతికి చెందిన జి కార్తిక్ చాలా చక్కగా వ్యవహరించి మెప్పించారు. అనంతరం చక్కటి బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులను ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, దేవి సింగ్ గురూజీ అకౌంట్లో రాయ, మారుతి, హరి, విటల్, శ్రీనివాస్ రాథోడ్, విజయ్ కుమార్, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, భారతి, విజయలక్ష్మి, సురేఖ, స్వతంత్రం, సత్యనారాయణ, రాజు, కాశీనాథ్, వెంకటరామిరెడ్డి, సుశీల, ప్రవీణ్ నర్సింలు, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# వి ఎస్ ఆర్ లో అలరించిన ఫుడ్ ఫెస్టివల్.






**కరీంనగర్/హుజురాబాద్, మార్చి 03**
మండలంలోని సింగపురంలోని వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ అందరిని అలరించింది. విద్యార్థులే స్వయంగా ఘుమఘుమలాడే రుచికరమైన వివిధ రకాల వంటలను వండి వడ్డించారు. పలు రకాల సాంప్రదాయ వంటకాలు ఆకట్టుకున్నాయి. విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ మాట్లాడుతూ.. ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మానవుల మనుగడకు ఆహారం ముఖ్యమని అన్నారు. ఆహారాన్ని వృధా చేయవద్దని,మంచి ఆహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని అన్నారు. అందరికీ మంచి పోషకాహారం అందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందిన జాబితాలో చేరుతుందని అన్నారు. మంచి ఆహారం ద్వారా రోగాలు దూరం అవుతాయని అన్నారు.ఆహారంలో అన్ని రకాల ప్రోటీన్లు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ లేకుండా సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న ఆర్గానిక్ పంటలకు ప్రస్తుతం ఎంత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. మన దేశం అభివృద్ధి బాటలో ఉన్నప్పటికీ, ఇప్పటికీ నిరుపేద వర్గాలకు ఆహారం అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోషకాహారానికి, చిరుధాన్యాలకు పూర్వవైభవం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ టుడే MEDAK TODAY RNI NO : TELTEL/2023/88524
మంగళవారం, మార్చి 04 2025

# తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి.

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య.



**కరీంనగర్, మార్చ్ 03** ఈనెల 16న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని, వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని, అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు. 2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెక్స్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు. బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని బుచ్చన్న యాదవ్ సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 16న కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని బుచ్చన్న యాదవ్,సమ్మయ్య తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ నాయకులు కన్నం సదానందం, అనిశెట్టి చంద్రయ్య, జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా, గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య, గుండవేని ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుగ్గిల్ల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి, మార్చి 3** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో మొన్నటి రోజు అనారోగ్యంతో మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ తల్లి భాగ్యలక్ష్మి. వారి కుటుంబాన్ని సోమవారం నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులకు కాం గ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వీరి వెంట మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, పొన్నాల పర్షరములు, జూపల్లి రాజేశ్వర్ రావు, బైరినేని రాము బైరి రమేష్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్ యాదవ్, బొద్దులరమేష్, తదితరులు పాలొన్నారు.

## ప్రజావాణికి 37 ఫిర్యాదులు.



**సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజడ్పీసీఈఓ జానకిరాం రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జడ్పీసీఈఓ తో పాటు సివిల్ సప్లై రాజేశ్వర్, డీపీఓ సాయి బాబా,కలెక్టరేట్ ఏవో పరమేష్,లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికా రులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి..


### మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు



**కరీంనగర్, మార్చ్ 03**
కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హాల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అండదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

## ఇమాంపూర్ లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

### - మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం ..



**తూప్రాన్, మార్చి03, మెదక్ టుడే న్యూస్.**
తూప్రాన్ మండలం పరిధిలోని ఇమాంపూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఘనంగా వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు పెళ్లిరోజు సందర్భంగా సాయి ట్రస్టులో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



**తూప్రాన్, మార్చి03, మెదక్ టుడే న్యూస్.**
మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు- మంజుల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు భూమన్న గారి జానక రామ్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా దేవాలయంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తూప్రాన్ మండల నాయకులు పోతారాజ్ శరత్, మధు భారతీయ జనతా పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# మేకలదిన్నె ఎలిమెంటరీ స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పెట్టడమే మరిచిపోయిన హెచ్ఎం...!!





**పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండల పరిధిలో మేకల దీన్నే పంచాయతీ పరిధిలో ఉన్న 1 నుంచి 5వ తరగతి వరకు చదివే ఎలిమెంటరీ స్కూల్ లో పిల్లలకి పెట్టవలసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గత వారం రోజుల నుంచి పెట్టడమే మరిచిపోయిన పాఠశాల హెచ్ఎం రావిపూడి నాగేశ్వరరావు. తను మాత్రం గుంటూరు నుంచి రోజు పాఠశాలకు వస్తూ తాను క్యారేజీ తెచ్చుకుంటూ పిల్లల సంగతి మరిచిపోతూ నన్నెవరూ అడుగుతారులే అనే చందాన వ్యవహరించటం గమనార్హం. మేకల దీన్నే పంచాయతీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీద తీవ్ర వ్యతిరేకత ఉందని, పిల్లలకి పెట్టాల్సిన కనీస స్కూలు సౌకర్యాలు కల్పించకపోవడం. స్కూల్లో టైం టు టైం ఉండకపోవడం మధ్యాహ్నం రెండు గంటలకే స్కూలు మూసి వెళ్లిపోవడం జరుగుతుంది అని అక్కడ ప్రజలు తెలియజేశారు. చిన్నపిల్లల్ని భోజనం పెట్టకుండా ఆకలితో అలమటించడం జరుగుతుంది. కనీసం స్కూల్లో బోర్డు కూడా లేకుండా మధ్యాహ్న భోజన పథకం బోర్డు కూడా లేదు, స్కూల్లో ఉండాల్సిన నియమ నిబంధనలు పాటించకపోవడం ఆ స్కూల్కే దక్కింది. అతనికి మండల విద్యాశాఖ అధికారులు కొమ్ము కాయటం గమనార్హం. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు అధికార పార్టీ వాళ్ళని, ప్రతిపక్ష పార్టీ వాళ్ళని, ఇబ్బంది పెట్టడం జరుగుతుందని ప్రజలు తెలియజేశారు. హెచ్ఎం బాధ్యతారహిత్యం వల్ల పిల్లలకి మధ్యాహ్న భోజన పథకం అందటం లేదు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చేవాళ్లు పేద ప్రజల పిల్లలు కాబట్టి హెచ్ఎం పట్టించుకోవడం లేదు. ఈ హెచ్ఎం పాఠశాలలో సరిగ్గా పిల్లలకి చదువు చెప్పకపోవడం వల్ల పేదవారైనా పిల్లల తల్లిదండ్రులు అప్పులు చేసి మరి కారంపూడి ప్రవేట్ విద్యా సంస్థలకు పంపించడం జరుగుతుంది. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 21 మంది ప్రతిరోజూ 10 మంది కంటే ఎక్కువ కూడా పిల్లలు రావాకపోవటం, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు పూర్తిస్థాయిలో రాకపోయినా పాఠశాల హాజరు పట్టికలో ఫుల్ ప్రజెంట్ వేసుకుంటున్నాడని గ్రామ ప్రజలు తెలియజేశారు. పై అధికారులకు తప్పుడు నివేదికలు సమర్పించుతున్నాడని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ హెచ్ఎం మీద జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు చర్యలు, తీసుకోవాలని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

## ప్రజావాణికి దరఖాస్తులు 24

### స్వీకరించిన అదనపు కలెక్టర్ నగేష్జి



**మెదక్ మార్చి 3 మెదక్ టుడే న్యూస్** జిల్లా సమీకృత కార్యాలయాలసముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లా డారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓఎల్లయ్య, సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

### వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్





**పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
మార్చి 2025 పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు సోమవారం మధ్యాహ్నం నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయుల లాగిన్ లో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల, మార్చి-2025 హాల్ టిక్కెట్లను వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభించామన్నారు.వాట్సాప్ లో ఇలా డౌన్లోడ్ చేసుకోవచ్చుఅభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 9552300009 కి "హాయ్ " అనే సందేశాన్ని పంపాలి."చూస్ సర్వీస్ " లేదా "సేవను ఎంచుకోండి"పై క్లిక్ చేయాలి.తర్వాత "ఎడ్యుకేషన్ సర్వీసెస్ " లేదా "విద్యా సేవలు"ని ఎంచుకోండి.తర్వాత "ఎస్ఎస్సి హాల్ టికెట్ "ని ఎంచుకోండి. తర్వాత విద్యార్థి "అప్లికేషన్ నెంబర్ " / "చైల్డ్ ఐడి " మరియు పుట్టిన తేదీని నమోదు చేసి, స్ట్రీమ్ను ఎంచుకుని, మీ వాట్సాప్ నంబర్లో మీ హాల్ టికెట్ను స్వీకరించడానికి "కంఫర్మ్ "పై క్లిక్ చేయండి. వివరాలు సరి చూసుకోవాలి.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల, మార్చి-2025 హాల్ టిక్కెట్లను వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభిం చామన్నారు.వాట్సాప్ లో ఇలా డౌన్లోడ్ చేసుకోవచ్చుఅభ్యర్థులు హాల్ టికెట్లో విద్యార్థుల వివరాలైన పేరు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫోటో, సంతకం, సబ్జెక్టులు మొదలైనవన్నీ పూర్తిగా సరిచూడాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా.కె.వి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అభ్యర్థి వివరాల్లో సబ్జెక్టు సరిపోలకపోతే, సంబంధిత ప్రధానోపాధ్యాయులు వెంటనే డీర్బిగోవేగ్జామ్స్ ఏయాహు .కామ్ లేదా డీర్ బిగోవేగ్జామ్స్ ఏఏపీస్కూలేదు .ఇన్ ఇమెయిల్ ద్వారా దిగువ సంతకం చేసినవారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.డైరెక్టర్ ప్రభుత్వ పరీక్షల విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**తూప్రాన్, మార్చి03, మెదక్ టుడే న్యూస్.**
మనోహరబాద్ మండల పరిధిలోని లింగారెడ్డి పేట్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక పిట్ల రాజు(45) అనే వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇటీవలే పెద్ద కుమార్తె కు పెళ్లి కుదిరింది. అంతలోనే అప్పుల బాధ తో మనస్తాపం చెంది గ్రామ సమీపంలో ని వ్యవసాయ పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న మనోహరబాద్ పోలీసులు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..